SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

టెక్స్‌మో మోటార్లు అండ్ పంపులు
హిమసంపత్సరము గ్యారంటీ ఫోన్ నం 5347-గ్రామ్ TEXMOTOR
నకలీలనుచూసి మోసపోకండి
టెక్స్‌మో ఇండస్ట్రీస్ కోయంబత్తూరు

ఆంధ్రపత్రిక

Regd H No 506 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO సంపుటం 56 సంచిక 89

అందమైన వజ్రములు
నాణ్యత గుణీకృతమై
ఆకర్షణ మన్నవి లభించును
అరిమంచివై ఉండాలి
మైగా మీరే కొనవలసింది
శ్రేష్ఠమైన వజ్రములకు
పేరు పొందిన
బి. సాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రత్నపు జౌహరీ, మద్రాస్-3.

విజయవాడ, ఆదివారం 29 - 6 - 1969 THE ANDHRA PATRIKA ఉదయం * 10 పుటలు 15 పైసలు

మిగిలిన ఏడుగురు తెలంగాణ మంత్రుల మూకుమ్మడిరాజీనామా

రాష్ట్ర సమైక్యతకు కృషి చేయుగలమని సమిష్టి ప్రకటన

గురుమూర్తి సహా 8 మంది రాజీనామాలు

ముఖ్యమంత్రి సలహాపై గవర్నర్ ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్ జూన్ 28

రాష్ట్ర మంత్రివర్గంలో మిగిలిన ఏడుగురు తెలంగాణా మంత్రులు ఇవాళ ఉమ్మడిగా తమ రాజీనామాలను ముఖ్యమంత్రికి సమర్పించారు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ ఏడుగురి రాజీనామాలను, నిన్ననే ఇచ్చిన పరిశ్రమల మంత్రి గురుమూర్తి రాజీనామాను గవర్నర్ ఆమోదానికి పంపించారు.

ప్రత్యామ్నాయపు ఏర్పాట్లను చేసేవరకూ గవర్నర్, వీరిని పదవిలో ఉండమని కోరారు.

ఇవాళ రాజీనామా ఇచ్చిన ఏడుగురు మంత్రులు సమిష్టిగా ఒక ప్రకటం చేస్తూ, ఆంధ్రప్రదేశ్ సంపూర్ణ సమైక్యతకు తోడ్పడగల వాతావరణాన్ని సృష్టించేందుకు తాము ప్రజలలోకి వెళ్లి పని చేయగలమని నమ్మకం చేయడం విశేషం

ముఖ్యమంత్రి రాజీనామా నిర్ణయానికి ప్రకటనిస్తూ, తెలంగాణ సమస్య పై సార్థమైన చర్చలకు ఇది తోడ్పడుతుందని ఆశిస్తున్నామన్నారు.

రాజీనామా ఇచ్చిన తెలంగాణ మంత్రులు ఏడుగురు వి. బి. రాజు, జె. వి. నరసింగరావు, పి. వి. నరసింహారావు, శీలం సిద్ధారెడ్డి, కె.వి. నారాయణరెడ్డి, ఇబ్రహీం అలీ అన్సారీ, అరిగె రామస్వామి.

వీరు ఉదయం 10 గంటలమంచి 12—30 వరకు ఆన దివిలయంలో ముఖ్యమంత్రితో సమాలోచనలు జరిపారు.

ఎనిమిదిమంది తెలంగాణా మంత్రుల రాజీనామాలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరగడంతో ఆమోదించబడగలవని, గవర్నర్ శ్రీ ఖండూభాయ్‌దేశాయ్ వారికి తెలియజేశారు. ఈలోగా పదవీబాధ్యతలు నిర్వహిస్తూ ఉండవలసినదిగా వారిని కోరారు. ముఖ్యమంత్రి సలహామీద ఇలా జరిగినట్లు నేడు రాజభవన్‌నుంచి అధికార ప్రకటన కూడా జరిగింది.

ఒక తెలంగాణా మంత్రి ఆంధ్ర పత్రిక ప్రతినిధితో మాట్లాడుతూ, నిన్నటిదాకా మేము వారా ముఖ్యమంత్రికి తెలియజేశామనీ, ఇవాళ లిఖితపూర్వకంగా రాజీనామా లేఖలు అందజేశామని చెప్పారు.

ముఖ్యమంత్రి రాజీనామా ఇచ్చాక తెలంగాణా మంత్రుల రాజీనామాలలో తార్కిక్యం ఏమని అడుగగా, ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు తమ రాజీనామాలు ఇచ్చారనీ, తాము ప్రస్తుత పరిస్థితులలో ముఖ్యమంత్రికి ఇవ్వడం అవసరమనుకొని ఇచ్చామనీ చెప్పారు.

ఇవాళ రాజీనామా ఇచ్చిన ఏడుగురు మంత్రుల రాజీనామాలను, నిన్న రాజీనామా ఇచ్చిన శ్రీ గురుమూర్తి రాజీనామా ఏ అభిప్రాయంవల్ల సవిదగా ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్‌కి పంపించారు. ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసుకునే వరకు గవర్నర్ వారిని పదవులలో ఉండవలసినదిగా కోరారు.

రాష్ట్ర సమైక్యతా సాధనకు అనువైన వాతావరణాన్ని కలుగజేసేందుకు ప్రజలలోకి వెళ్లి పని చేయడమే తమకు రాజీనామా యివ్వడం ఏమగునని మంత్రులు తెలిపారు రాజీనామా చేయాలన్న ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిర్ణయాన్ని తాము గౌరవించలేదు. శాంతిభద్రతల పరిస్థితిలో చెప్పుకోతగినంత అభివృద్ధిని సాధించిన అనంతరం, ఆయన సాకల్యంగా ఆలోచించి, తమ రాజీనామా పత్రాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు పంపారు. రాష్ట్ర సమైక్యతను కాపాడుతూ, తెలంగాణా సమస్య పరిష్కారానికి అర్థవంతమైన ఫలవంతమైన ఇతర చర్యలకు ముఖ్యమంత్రి తీసికొన్నవన్నీ దోహదం చేయగలదనే మేము భావిస్తున్నామని వెల్లడించారు.

సమిష్టి ప్రకటన

తమ రాజీనామాలను ముఖ్యమంత్రికి సమర్పించిన వెంటనే ఈ ఏడుగురు తెలంగాణా మంత్రులు ఒక పత్రికాప్రకటన చేశారు ఈ ప్రకటనలో ఇలా పేర్కొన్నారు.

"ప్రస్తుత పరిస్థితికి పరిష్కార మార్గాన్ని కనుగొనేందుకు అనువైన వాతావరణాన్ని కలుగజేయడానికి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి కొంతకాలంక్రితమే తమ సుముఖతను వ్యక్తంచేశారు. అయితే ఆయన రాష్ట్ర శ్రేయస్సు దృష్ట్యా, సహచరుల, పెద్దల సలహామేరకు యీ నిర్ణయాన్ని అమలు చేయలేదు. శాంతిభద్రతల పరిస్థితిలో చెప్పుకోతగినంత అభివృద్ధిని సాధించిన అనంతరం, ఆయన సాకల్యంగా ఆలోచించి, తమ రాజీనామా పత్రాన్ని కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డుకు పంపారు. రాష్ట్ర సమైక్యతను కాపాడుతూ, తెలంగాణా సమస్య పరిష్కారానికి అర్థవంతమైన ఫలవంతమైన ఇతర చర్యలకు ముఖ్యమంత్రి తీసికొన్నవన్నీ దోహదం చేయగలదనే మేము భావిస్తున్నాము.

మిగతా 4 వ పేజీలో

తెలంగాణా మంత్రుల రాజీనామా దేనికి?

— విభిన్న వ్యాఖ్యలు - విమర్శలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: ఏడుగురు తెలంగాణా మంత్రుల రాజీనామా వార్త రాజధాని రాజకీయ వర్గాలలో విస్మయాన్ని కలిగించకపోగా సగటాలు కలిగించింది. ముఖ్యమంత్రి రాజీనామా ఇచ్చిన తరువాత తెలంగాణా మంత్రులు రాజీనామా ఇవ్వడం అనే దానిలో ప్రాధాన్యం కనిపించడంలేదు

తాము నిన్న సాయంత్రమే ముఖ్యమంత్రికి లేఖలద్వారా రాజీనామాలగురించి చెప్పామని, రాజీనామా ఇచ్చినవారిలో ఒక మంత్రి అన్నారు. మొన్న రామచంద్రమూర్తి కలిసి మాట్లాడుతున్నామని, పరిశ్రమలమంత్రి శ్రీ గురుమూర్తి ఇరారు నిర్ణయం అందరమూ చేసుకొనుండాలనే తమ రాజీనామా లేఖను ముఖ్యమంత్రికి ఇచ్చివేసి, తమకు ముందాలని ఆ మంత్రి అన్నారు.

తెలంగాణా మంత్రుల సమావేశంలో పాల్గొనగా గురువారం వార్తను నిర్ణయం జరగక ముందే ముఖ్యమంత్రికి జారవేసినందువల్ల, ముఖ్యమంత్రి ముందు రాజీనామా ఇచ్చేసి, తమ ఎత్తును త్రిప్పికొట్టాలని ఆశించినట్లు వివరించారు.

ఈ కీర్తి శ్రీ గురుమూర్తికి ఎక్కనిచేసి ఎందుకు దక్కాలి? మారి నెమరవ ఏం దుకు కావాలి? అందువలన మేముకూడా రాజీనామా ఇచ్చామని మరొక మంత్రి అన్నారు.

కొన్నాళ్లుగా తెలంగాణా మంత్రులు సమిష్టిగాగాను, వ్యక్తిగాను సమావేశమవుతూ వచ్చినమాట నిజమని, ప్రజల మద్దతునుకు చేసేందుకు ప్రయత్నం జరుగుతోందని అనేక ఊహాగానాలు చేయడం జరిగిందని అన్నారు.

కొన్నాళ్లుగా తెలంగాణా మంత్రులు సమిష్టిగాగాను, వ్యక్తిగాను సమావేశమవుతూ వచ్చినమాట నిజమని, ప్రజల మద్దతునుకు చేసేందుకు ప్రయత్నం జరుగుతోందని అనేక ఊహాగానాలు చేయడం జరిగిందని అన్నారు.

ఈ సమావేశాలు ఎలా జరిగాయి? ఎవరు ఎవరు పాల్గొన్నారు? అని అడిగినప్పుడు, తాము రాజీనామా ఇచ్చినవారిలో ఒకరు ఆ సమావేశాలకు హాజరయ్యారు. ఆ సమావేశాలలో ఏ నిర్ణయం తీసుకోవడం జరగలేదు. ఆ సమావేశాలు ఎలా జరిగాయి? అని అడిగినప్పుడు,

"కవిస్తూలు ప్రభుత్వ న్యాయ్యాలయం 9 16వ గంటల్లోపల్లో ఎస్కార్ట్రైనర్ పావ్వు గంటల్లోపే ఇంగ్లీషు, తెలుగు భాషల్లో పంచిత్యంలిస్తారు (బ్రాంచ్ 1/15, గుంటూరు

హోమియోపతి

హోమియోపతిక్ డాక్టర్లుగా రిజిస్ట్రేషన్ పొందుటకై ఇంగ్లీషు లేకపోందిలో వ్రాయండి. Board of HomeopathicPractitioners Punjab. Fazilka (Punjab)

వైద్యము

సత్తియుందా ? డా. సూరత్‌కర్ "ఆంటీ స్టామర్‌పెట్" వాడి చక్కగా మార్చుకుండి. అసలులుకోవడ్డారు. Ramakant Bros 480, Shanwarpeth, Poona-2 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

EDUCATIONAL

Radio వాణిజ్య వారంలో Wireless Operator, Telegraph, Tele-Phone Operator కోర్సులకు బాలబాలికలు కావలెను. కనీసపు అర్హత 9వ క్లాసు. ట్రేయినింగు పొందినవారికి ఉద్యోగములు గాను గవర్నమెంటు సర్టిఫికేట్లు ఇవ్వబడును. Royal Telegraph Institute, (Government Recognised) 10 Sunkuvar Agraharam Street Madras—2 ప్రాస్పెక్టస్‌కు 50 పైసలు M. O. చేయుగ

ట్రైనింగ్

జూనియర్ హిందీ పండిత్ ట్రయినింగు కాలేజి. నరసింహారావుపేట, ఏలూరు—2

ఆంధ్రప్రభుత్వముచే నడిపింపు జూనియర్ హిందీ పండిత్ ట్రయినింగు కాలేజి 20—7—69 నుండి ప్రారంభము అగును. దరఖాస్తులు 5—7—69నకు తీసుకొనబడును. దరఖాస్తులకు ఫారములకు 50 పైసలు పంపిన పంపబడును. హాస్టలు వసతులు స్త్రీలకు ప్రత్యేకము.

సెక్రటరీ కృష్ణా డిగ్రీ కాలేజి నరసింహారావుపేట ఏలూరు —2.

కావలెను

నెల్లూరు జిల్లా, వాకాడు నందలి సర్వరీ స్కూలుకు ఒకరు ఇంగ్లీషు బోధన భాషగను, మరొకరు తెలుగు బోధన భాషగను, సర్వరీ ట్రేయినింగు అర్హతల గల యిద్దరు టీచర్లు కావలెను. దరఖాస్తులను తేదీ 5—7—1969 న లేక అంతకుముందుగ తెలుపుటకు కోరబడుచున్నది. సర్వరీస్కూళ్లలో అనుభవం గల ట్రేయిన్డ్ టీచర్లు కూడా దరఖాస్తు చేయవచ్చును మంచి అర్హతలుగల తీర్థకులు ప్రత్యేక జీతం కుదిరియు ఆలవెన్సులు ఇవ్వబడును. కరస్పాండెంట్, సీతమ్మ మెమోరియల్ సర్వరీ స్కూలు, వాకాడు.

ది బోడవరం కో ఆపరేటివ్ అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ సొసైటి లిమిటెడ్, గోవాడ (వి. ఖ.) విశాఖపట్నం జిల్లా.

టెండరు నోటీసు

ఈ క్రింది బండ్లను కొనుగోలు చేయుటకై ఈ క్రింది సంతకముదారు తేది 10—7—1969 సా॥ 3 గంటల వరకు టెండర్లు దాఖలు చేయ గోరుచున్నారు.

1) చక్కగా పనిచేయు స్థితిలో నున్న ఒక విల్లిస్ 1964 మాడల్ C.J.38 జీప్ 4 సిలిండర్లు, ఇంజన్ నెంబరు 647376, చాసిస్ నెం. 38241M

2) స్మాల్ టూర్ ట్రాక్టర్ ఒకటి - ఆస్ట్రేలియన్ మాడల్, 30 హెచ్.పి 1960 మాడల్, 10/28 రిర్ మరియు 5.50 × 16 ముందరి టైర్లు. 34/7 నెంబరు రకం ట్రక్ టైర్లు. రెండు అయిదు టన్నుల ట్రేయిలర్ మరియు ఒక 10 టన్నుల ట్రేయిలర్‌తో.

3) ఇసుక దాసిన్ ఫిల్లప్ టైర్లు మరియు జి. సి. షీట్‌తో కప్పబడ్డ గూడు, రెండు వైపుల షీట్లు గలిగి చక్కగా పనిచేయు స్థితిలో నున్న ఒక యెద్దు బండి

ఇవన్నియు ఉన్నవి ఉన్నట్లే ఉన్నచోటనే అనే పద్ధతిపై విక్రయింపబడును. ఈ బండ్లను ఆఫీసు పనివేళలు దినములలో మేనాజ్జరుగా ఆఫీసు వేళలలో తనిఖీ చేసి కొనవచ్చును టెండరర్లు సదరు బండ్ల కన్సైన్‌మెంటిగాని లేక బండ్లకు బదులిగాని డిపాజిట్ నగదు 10% లేక బ్యాంకు గారంటీ 2—00 గంటలకు పందుగా వెల్లించి, పాండిన రశీదు టెండరులకు జతపర్చి పంపవలెను ఒండర్లు ఒకే దినము సా॥ 4 గంటలకు హాజరైనచో వ్రాత టెండర్లు లేక వారి ప్రతినిధులు తమకు తెలుపబడును. విజయం పొందిన టెండరరు, తనకు టెండరు ఆమోదము తెలియపర్చబడిన 3 దినములలోగా పూర్తి మొత్తము చెల్లించవలెను. ఆటుపైనే బండి డెలివరీ యివ్వబడును. ఆ విధముగా చేయకున్నయెడల, ధరావత్తు డబ్బు భుక్తపరుచుకొనబడును. ఎట్టి కారణములు తెలుపకనే టెండరింపుటకు గాని లేక రద్దు చేయుటకు గాని అధికారము పొందియున్నారు. వీరి తీర్మానమే ఆఖరు తీర్మానం. దానిని లా కోర్టులందు కూడా అభిక్షేపించుటకు వీలు కాదు.

నోవాడ, తేది 23-6-69 | కే. వి. వెంకటేశ్వరావు ఆఫీసర్-ఇన్-చార్జి.

అమ్మకము

విజయవాడ గాంధీనగరంలో దాదాపాంబ రైస్‌మిల్లు ఎదురుగా సుమారు 500 గజముల స్థలము, ఇందలి డాబాలు, షెడ్లు వగైరా అమ్మకమునకు గలదు. వివరములకు: శ్రీ వేణుగోపాల టర్నింగ్ వర్క్స్, గాంధీనగరం, విజయవాడ—3 ఫోన్ : 4139.

లాభసాటి వ్యాపారం

లత్యంత ఆధునికమైన సక్యాలెండరు డిజైనులు అనేక విధములైన నమూనాలలో, 50 శాతం తగ్గింపు రేట్లకు లభ్యమగును. ధారాళముగా కమిషన్ పొందవచ్చును. బోనస్ కూడా ఇవ్వబడును. వివరములకు వ్రాయండి :— Paper Prints, Sivakasi.

AGENTS WANTED

Complete Calendars 14 x 22 size 2:0/-per Thousand Agent's commision 30% For Albums Containing 200 designs send 20/— Sivakasi Calendars, Sivakasi

ఏజెంట్లు కావలెను

1970 క్యాలెండర్లకు ఆర్డర్లు పొందుటకు ఏజెంట్లు కావలెను. వివరములకు :

The Coronation Calender Co P. B. No 117. Cochin—2.

విద్యాబోధన

లయన్సు మాంటిస్సోరి స్కూలు

బాలభవన్

పట్టాభిపురం గింటూరు—4

5 సం.లు—10 సం.లలోపు పిల్లలకు ఇంగ్లీషు, తెలుగు బోధన భాషలు —(చిన్నపిల్లలకు) చక్కని వద్దతులలో పోస్టులుకూడగలదు

ఏజెంట్లు కావలెను

కనిషన్‌పద్ధతిపై మా షిర్టింగులు, కోట్లు వీరగ బుకర్డర్లు పొందుటకు ఏజెంట్లు కావలెను. Dugala Knitting Works Kothi Megh Singh. Ludhiana1.

ఏజెంట్లు కావలెను

1970 క్యాలెండర్లకు ఆర్డర్లు పొందుటకు ఏజెంట్లు కావలెను. వివరములకు వ్రాయండి. Maharaja's Picture Palace, Cochin—2.

అమ్మకము

పెద్దపాలు యిచ్చే మేలుజాతి ఆర్సీ ఆవులు 4 మరియు ఇంగ్లీషు ఆవులు విక్రయింపబడును. వలయువారు ఎస్. త్యాగరాజన్ 358, టి హెచ్. రోడ్, మద్రాసు—21 (ఫోన్ నెంబరు : 51321) వారితో సంప్రదింపగోరడమైనది.

హోమియోపతి

హోమియోపతి కోర్సు పోస్టుద్వారా చదివి, M.D.H Diploma పొందండి ఉచిత ప్రాస్పెక్టస్‌కు వ్రాయండి. వివరములకు : Hind Homeopathic College. (A P.T.), Sonepat (Haryana.)

ఉచితం ! ఉచితం !

తెల్లమచ్చలు

మా ప్రఖ్యాతి వహించిన "SWETARI" ప్రత్యేక అవసరభేదం తెల్లమచ్చలను సులభముగ పోగొట్టుటలో 1925 సం. నుండి ప్రఖ్యాతి వహించియున్నది. మూడు రోజులు వాడినంతనే మచ్చల తెలుపుతనం, కొన్ని రోజులలో సమానంగా నాణ్యము చేయగల శక్తి కలిగియున్నది. ఉచితంగా ఒక పాకెట్‌మంత, యివ్వబడును. సరలను చూసి మోసపోకండి

Krishna Chandra Vaidya (A v., P. O. Katrisaraj (Gaya)

తారానాథ్ ఆయుర్వేద విద్యాపీఠ, బళ్లారి

బి ఎస్. వి. ఎం డిగ్రీ కోర్సులకు ప్రవేశము

(కర్నాటక యూనివర్శిటీ అనుబంధ సంస్థ)

ధార్వార్, కర్నాటక యూనివర్శిటీచేతనే దానికి సమానముగా గుర్తింపబడిన మరి యే ఇతర పరీక్షయందు సిబ్బు, కెమిస్ట్రీ మరియు బయాలాజీ అప్లయిడ్ సబ్జక్టులుగా చదివి, ప్రవేశార్హతనిచ్చే పరీక్షలో షెడ్యూల్డు కులములు, మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులకై మొత్తం మార్కులలో 40% మార్కులున్న లేక ఇంటర్ లైన్సులో మొత్తం మార్కులలో 45% మార్కులలో ఉత్తీర్ణులైన అభ్యర్థులనుండి బి. ఎస్. వి. ఎం. డిగ్రీ కోర్సు, 1 వ యేడాది తరగతిలో ప్రవేశము పొందుటకై తేది 15—7—1969 వరకు దరఖాస్తులు కోరబడుచున్నవి. సంస్కృతము తెలుగు భాషగా లేక ఆప్షనల్ సబ్జక్టుగా చదివినయువ్వారికి లేక, సంస్కృత భాషలో కనీసంత పరిచయము వున్నట్లు నిరర్థకపడు మహిళలవారికి ప్రత్యేకత మానబడును. అభ్యర్థులకు 16 యేండ్లు నిండియుండ వలెను. లేక 1 అక్టోబరు 1969 నాటికి 16 యేండ్లు నిండవలెను. దరఖాస్తు ఫారమును రు. 2/— మరియు రిజిస్ట్రేషన్ ఫీజుకై రు. 5/— ప్రిన్సిపాల్‌కు పంపి, ప్రవేశపు దరఖాస్తు ఫారములు పొందగలరు.

ఇతర వివరములకై కాలేజీ ప్రిన్సిపాల్‌కు వ్రాసి తెలిసికొనవచ్చును.

బళ్లారి, తేది: 16-6-69. } కార్యదర్శి.

'ఆంధ్రులలో విశ్వాసం నెలకొల్పే బాధ్యత తెలంగాణావాసులదే'

కొండా వెంకట రంగారెడ్డి ప్రకటన: పోరాటం ఆంధ్రులపై కాదని వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28 : ఆంధ్రులు తెలంగాణావారి ఎన్నికలందుపట్ల తెలంగాణా నాయకుడు శ్రీ కొండా వెంకట రంగారెడ్డి తమ విచారాన్ని వ్యక్తం చేశారు. తెలంగాణా ప్రజలు తమ అపార్థాన్ని అపనమ్మకాన్ని తొలగించుకొని, తాము గతంలో సంపాదించుకున్న మంచి పేరును కాపాడుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మాజీ డిప్యూటీ ముఖ్యమంత్రిగా పని చేసి ఉన్న శ్రీ కొండా వెంకటరంగారెడ్డి మేలోక ప్రకటన చేస్తూ ప్రస్తుత పరిస్థితుల్లో ఆంధ్రులు తెలంగాణావారి వెళ్లిపోతున్నారన్న వార్తలు నాకు చాలా బాధ కలిగించాయి. తెలంగాణా ప్రజలు తమ అతిథి సత్కారాది గుణాలను చేజారనంతా పేరు గడించి ఉన్నారు. మహారాష్ట్రులన్నా కర్నాటక ప్రాంతీయులన్నా గుజరాతీలన్నా ఇంకా ఇతర ప్రాంతాలవారన్నా వారు ఎంతో ప్రేమగా చూస్తూ వస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఏర్పాటుకు ముందే ఆంధ్రులు పలు సంఖ్యలో తెలంగాణా ప్రాంతంలో ఉంటున్నారు. వారు ఇతరులు జాతులవారు నగరాలలో నివాసాలు ఏర్పాటు చేసుకోడమేగాక గ్రామీణ ప్రాంతాలకు పోయి వ్యవసాయాన్నికూడా ప్రారంభించారు. తెలంగాణావాసులు ఆంధ్రులు చక్కగా కలుస్తున్నారు. ప్రస్తుత తెలంగాణా పోరాటం ఆంధ్ర ప్రజల పట్లకాదు. ఆంధ్ర ప్రభుత్వం పట్లనే. ఆంధ్రులలో విశ్వాసాన్ని పెంపొందించవలసిన బాధ్యత తెలంగాణా వాసులదేనే ఉన్నది. అంటే ఆంధ్రుల మనసులందు ఈ అపార్థాన్ని తొలగించటంలో తెలంగాణావాసులు తరు కృషి లోపం లేకుండా పనిచేయాలి అని ఆయన ఉద్బోధించారు.

---:o:---

శ్రీ గురుమూర్తికి పండలాది అభినందనలు

మంత్రి పదవికి రాజీనామా చేసినందుకు

హైదరాబాద్, జూన్ 28 : శ్రీ బ్రహ్మానందరెడ్డి మంత్రివర్గంనుంచి రాజీనామా చేసిన సందర్భంలో మంత్రి శ్రీ టి.వి. గురుమూర్తికి పండలాది స్నేహితులు అభినందనలు ప్రధానంగా, సికింద్రాబాద్‌కు చెందిన వారు, అభినందనలు తెలియజేశారు. శ్రీ గురుమూర్తి రాజకీయ కార్యకలాపాలు 20 ఏళ్లుగా సికింద్రాబాద్ ప్రధాన స్థానంగా ఉన్నవి.

అనేకమంది ప్రజలు సమీపంలోని శ్రీ గురుమూర్తి నివాసానికి ప్రత్యక్షంగా అభినందించుటకు వెళ్లారు. శ్రీ గురుమూర్తి రాజీనామా వార్త అతి వేగంగా వ్యాపించి అందరికీ కొద్ది సేపటికే తెల్లదయింది.

ఈ రాజీనామా అనుకోనిది ఏమీకాదు అని శ్రీ గురుమూర్తి మిత్రులు కొందరు పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రాజీనామా సమయోచితం

స్వామి రామానందతీర్థ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ పదవికి రాజీనామా కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకు సమర్పించటం వలన, ఆశ్చర్యపడనక్కరలేదని మారిన పరిస్థితులలో ముఖ్యమంత్రి రాజీనామా సమర్పించటం తప్పనిసరి అనీ స్వామి రామానందతీర్థ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

సమయోచితంగా వ్యవహరించినందుకు ముఖ్యమంత్రిని అభినందిస్తున్నామని కూడా శ్రీ రామానందతీర్థ పేర్కొన్నారు.

కొత్త నాయకుని ఎన్నిక కోసం కాంగ్రెసు శాసనసభా ఎక్కడం సమావేశంజరిగి 6 వ తీర్మానం చేయటం కూడా చాలా ఉచితంగా ఉన్నది.

ఆంధ్ర ప్రాంతానికి చెందిన శాసనకర్తలు కొత్త నాయకునిగా తెలంగాణా ప్రాంతానికి చెందిన వ్యక్తిని ఎన్నుకొని తద్వారా సమైక్యతా భావులు పటిష్టంఅయేందుకు తోడ్పడటం వారి ప్రతిష్టను ఇనుమడింపచేయగలదని కూడా స్వామి రామానందతీర్థ అన్నారు.

లరేట్టు చేయబడిన ప్రజాసమితి నాయకులు వెంటనే విడుదల చేయబడాలని తాను అభిలషిస్తున్నానని, మామూలు పరిస్థితులు ప్రశాంతత ఏర్పడటం కడు ముఖ్యమని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి రాజీనామా చేయటం ద్వారా మార్పు సక్రమంగా ఎట్టి ఇబ్బంది లేకుండా జరగటానికి వీలు కలిగించారు.

ఒక ప్రజాసమితినాయకులు ఉద్యమాన్ని విరమించి ప్రశాంత పర్యాలోచనకు అనువైన పరిస్థితులను కలుగ జేయవలసి వున్నది అని స్వామి రామానందతీర్థ ప్రకటించారు.

రైలువంతెన విధ్వంసానికి విఫలయత్నం

ఆసీఫాబాద్ రోడ్డువద్ద సంఘటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28 : దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ కాజీపేట సెక్షన్‌లో వంగపల్లి స్టేషను వద్ద నేడు సా. 3.07 హైదరాబాద్—విజయవాడ పాసింజరులో ఆందోళనకారులు ఇంజను ముందు పడుకొనటం ద్వారా 25 నిముషాల సేపు ఆపివేశారు. రైల్వే ప్రయాణం చేస్తున్న, కాని స్టేబుల్స్ ఆందోళనకారులను తొలగించారు.

ఆ రైలును తిరిగి అలేరు స్టేషన్‌వద్ద ఆందోళనకారులు పెట్రోల్ బాంబ్ పైపు లను వాహనాలను లాగివేయటంతో, 33 నిముషాల సేపు నిలిపివేయవలసి వచ్చింది.

కాజీపేట—బల్లార్షా సెక్షనులో, ఆసీఫాబాద్ రోడ్డు—రేవల్లెవాడ స్టేషనన్ల మధ్య ఒక వంతెన స్తంభంనుంచి వాల్సు రాళ్లు లాగివేయబడినట్లు గత రాత్రి కనుగొనబడింది. ఆ వంతెన స్తంభం వద్ద మామూలుగా ప్రేలుడు జరిపేందుకు ఉపయోగించే పౌడ్రు వైర్లుకూడా కనుపడినై. విధ్వంసక చర్యగా దీన్ని భావిస్తున్నారు.

నేటితెల్లవారు రుమాన మిలారంస్టేషను వద్ద కొందరు దుండగులు, స్టీల్‌రీలను తగులబెట్టారు. సికింద్రాబాద్—ద్రోణాచలం సెక్షనులో, మహబూబ్‌నగర్—మన్యంకొండ స్టేషన్ల మధ్య సిగ్నల్ తీగలు, టెలిఫోన్ తీగలు త్రెంపివేయబడినవి. బాటపై అడ్డంగా పెద్ద పెద్ద రాళ్లు పేర్చారు. వాటిని తొలగించి వేశారు. రైళ్లు మాత్రం నిలిపివేయటం జరుగలేదు.

నిజామాబాద్—సికింద్రాబాద్ సెక్షనులో తాళ్మడల— బిక్నూరు స్టేషనుల మధ్య, నెం. 564 మన్మాడ్—కాచిగూడా స్టేషనర్, రైలుపాటలో కొన్ని గజాల మేరకు ఏర్పడిన ఒక లోపం వలన ప్రమాదం నేడు జరిగేయనుకుని వచ్చింది. లోపాన్ని బట్టి గ్యాంగుమేన్ భర్తీచేసి, రైలు పోవటానికి వీలు కల్గించటం జరిగింది.

సౌత్ సెంట్రల్ రైల్వేలోని రాయదుర్గ్—బళ్లారి సెక్షనులో, బళ్లారిపాల్లి—రాయదుర్గ్ స్టేషనుల మధ్య రైలుబాటను మూడు చోట్ల గండ్లు పడడం మొదలంగా, నెం. 254 రాయదుర్గ్—బళ్లారి పాసింజరును మూడు గంటలు పైగా ఆపివేయటం వచ్చింది.

భోపాల్‌లో తాండవం

భోపాల్, జూన్ 28 : భారత భారీపరిశ్రమల సమాచారం కర్మాగారంలోని 2500 మంది కార్మికులు కర్మాగారం కార్యాలయం ఎదుటనున్న పార్కులోనేడు కార్మికుల ప్రయత్నంలో తీవ్రంగా కొట్టుకొని పడ్డారు. ఒకరిపై ఒకరు ఇనుప కడ్డీలు, ఇటుకలు, రాళ్లు, సీసాలు, ఇతర ఆయుధాలు ఉపయోగించారు. ఆందోళనకారులు ఇంజను ముందు పడుకొనటం ద్వారా 25 నిముషాల సేపు ఆపివేశారు. రైల్వే ప్రయాణం చేస్తున్న, కాని స్టేబుల్స్ ఆందోళనకారులను తొలగించారు.

ఆ రైలును తిరిగి అలేరు స్టేషన్‌వద్ద ఆందోళనకారులు పెట్రోల్ బాంబ్ పైపు లను వాహనాలను లాగివేయటంతో, 33 నిముషాల సేపు నిలిపివేయవలసి వచ్చింది.

కాజీపేట—బల్లార్షా సెక్షనులో, ఆసీఫాబాద్ రోడ్డు—రేవల్లెవాడ స్టేషనన్ల మధ్య ఒక వంతెన స్తంభంనుంచి వాల్సు రాళ్లు లాగివేయబడినట్లు గత రాత్రి కనుగొనబడింది. ఆ వంతెన స్తంభం వద్ద మామూలుగా ప్రేలుడు జరిపేందుకు ఉపయోగించే పౌడ్రు వైర్లుకూడా కనుపడినై. విధ్వంసక చర్యగా దీన్ని భావిస్తున్నారు.

నేటితెల్లవారు రుమాన మిలారంస్టేషను వద్ద కొందరు దుండగులు, స్టీల్‌రీలను తగులబెట్టారు. సికింద్రాబాద్—ద్రోణాచలం సెక్షనులో, మహబూబ్‌నగర్—మన్యంకొండ స్టేషన్ల మధ్య సిగ్నల్ తీగలు, టెలిఫోన్ తీగలు త్రెంపివేయబడినవి. బాటపై అడ్డంగా పెద్ద పెద్ద రాళ్లు పేర్చారు. వాటిని తొలగించి వేశారు. రైళ్లు మాత్రం నిలిపివేయటం జరుగలేదు.

నిజామాబాద్—సికింద్రాబాద్ సెక్షనులో తాళ్మడల— బిక్నూరు స్టేషనుల మధ్య, నెం. 564 మన్మాడ్—కాచిగూడా స్టేషనర్, రైలుపాటలో కొన్ని గజాల మేరకు ఏర్పడిన ఒక లోపం వలన ప్రమాదం నేడు జరిగేయనుకుని వచ్చింది. లోపాన్ని బట్టి గ్యాంగుమేన్ భర్తీచేసి, రైలు పోవటానికి వీలు కల్గించటం జరిగింది.

సౌత్ సెంట్రల్ రైల్వేలోని రాయదుర్గ్—బళ్లారి సెక్షనులో, బళ్లారిపాల్లి—రాయదుర్గ్ స్టేషనుల మధ్య రైలుబాటను మూడు చోట్ల గండ్లు పడడం మొదలంగా, నెం. 254 రాయదుర్గ్—బళ్లారి పాసింజరును మూడు గంటలు పైగా ఆపివేయటం వచ్చింది.

పార్లమెంటరీ బోర్డు ఏ నిర్ణయం చేస్తుంది

(ఆంధ్ర పీటీ తరువాయి)

రాష్ట్ర విభజన గురించి చర్చలు జరపాలని ఆందోళనకు తాము ఆందోళన కొనసాగించనున్నామని సమితి స్పష్టం చేసింది.

రాష్ట్రపతిపాలనను విధించినట్లయితే తెలంగాణా వాసులలో అన్ని వర్గాలవారితో చర్చలు జరపడానికి సిద్ధపడుతుందని శ్రీ పంచి ఎంప్ర ప్రభుత్వం పేర్కొంటున్నారు.

అంతేకాకుండా ప్రస్తుత పరిస్థితులలో ఏ నాయకునికి కూడా (తెలంగాణకు చెందినవాడయినా సరే) తనకు తానుగా శ్రీ బ్రహ్మానందరెడ్డి, వారనునిగా ముందుకు రావడం అంత తేలికయిన విషయం కాదని భావిస్తున్నారు.

పాని శ్రీమతి నిర్మలాంబేట్ మంత్రులు ఉద్యమకారులతోనేడు తెలంగాణా మంత్రులు ప్రకటించినట్లు ప్రియాయాలకూడా పరిగణనలోకి తీసుకోవాలని కేంద్రనాయకులు భావిస్తున్నారు. తెలంగాణా మంత్రులు తమ రాజీనామాల పరిణామం నేడు ఒక ప్రకటన చేస్తూ సమస్య ఆంధ్రప్రదేశ్ పరిధిలో ప్రస్తుత సమస్య పరిష్కారాన్ని సాధించాలని తమ అభిప్రాయంగా పేర్కొన్నారు. (యు.ఎస్.ఐ.)



హైదరాబాదులోని అబిడ్స్‌రోడ్డులో తెలంగాణ ఆందోళనకారుల ప్రదర్శన దృశ్యం

రాజధానికి శుక్రవారం రాత్రి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28: ముఖ్యమంత్రి రాజీనామావార్త విన్న తర్వాత నిన్న రాత్రి రాజధానిలో మూకలు చేసిన అల్లరి, విధ్వంసకాండ దానికదేసాటిగా వుంది.

సికింద్రాబాద్‌లో ఆంధ్ర దుకాణాలమీద ఇళ్ళమీద దాడులు చేశారు. కనిపించిన లారీలు ఎక్కి ఎక్కడ పెట్రోలు బంకు కనిపిస్తే అక్కడ యదేచ్ఛగా పెట్రోలు పోయించుకున్నారు. అలా పోయిన బంకులను తగులబెడతామన్నారు. రోడ్డు మీదవెళ్లే ప్రయివేటు కారులను ఆపి వాటిలో ఎక్కారు. ఆ కారు యజమానులను తాము ఎక్కడకు పోతే అక్కడకు తీసుకువెళ్ళమని ఇష్టంలేనట్లు తిప్పారు జేబుల్లోవున్న పర్సులను కొట్టివేశారు.

లారీలు, కారులు కూడా తగులబెట్టారు.

ఆంధ్రవ్యాంకు అద్దాలు పూర్తిగా పగలగొట్టారు. కోటీలోని బ్యాంకు రోడ్డులో అద్దాలు పగలకొట్టారు. ఇష్టం వచ్చినట్లు రాళ్ళు విసిరారు.

ఇందులో ఒక బాధితుడు చెప్పిన కథనం ఇలావుంది:—

నేను పొరపాటున నిన్న సాయంత్రం కారులో చికడపల్లి వెళ్ళాను. నేను వాడి చూసుకొని కారుదగ్గరకు వచ్చే బస్సులకి కారులో నలుగురు ఎక్కి కూర్చున్నారు. బస్సు ప్రక్కల ఎక్కడా పోలీసులు కనిపించలేదు. సమస్యపడమన్నారు. నారాయణగూడ, హిమాయత్‌నగర్, బషీర్‌బాగ్ తిప్పారు. కోటీ వైపునుంచి నేను వెడదామనిచూస్తే రోడ్డుకు అడ్డుకట్టలు కనిపించాయి. ప్రక్కరోడ్డుల ద్వారా నల్లకుంట వైపు తిప్పమన్నారు. రైలుపంచెడాటి అవతలకు వదమన్నారు. వారారు తగులబెడతారేమోనని నేను పోనని చెప్పాను. సరే బర్కత్‌పురా తీసుకువెళ్ళమన్నా అక్కడకు తీసుకువెళ్ళాను. నేను ఇంక కారులపి ఇక నేను ముందుకు పోనని చెప్పాను (ఎమిచేసినారేనని) తాళంచెవులలాక్కున్నారు. వారు ఖుర్రుచేశారా అని అడిగారు. చేసి నప్పటికీ చేయలేదని చెప్పాను. డబ్బు లున్నమన్నారు. ఎదిరూపాయలు ఇచ్చాను. జేబులో చేతులు పెట్టి పర్సు లాక్కున్నారు. అందులో రు 40లు వున్నాయి. నన్నే పోతే పోయిందని నేను దిక్కుతోచక నిలుచున్నాను. ఆ సమయానికి దేవుడుమాదిరిగా మోటారు సైకిలుమీద ఒక తెలంగాణా పెద్దమనిషి వచ్చారు. వాళ్ళనడిగినారు. వాళ్ళు ఏమనుకున్నారో నన్ను వదలిపెట్టారు. పెట్రోంపోసి కారుతగులబెడదామేమో అని భయపడ్డాను. నిజంగా అమండగుల బారినుంచి ఆ దేవుడే నన్ను రక్షించాడు.

హిందాన్‌లో తిరిగి కాల్పులు

కైఖూర్, జూన్ 28 : నవాయుకుపోయిన జిల్లాలోని హిందవ్ అనే పట్టణంలోని పోలీసు స్టేషనుపై ఒక మూక నేడు దాడి చేసింది. కాల్పులు దాడులు ఆత్మరక్షణ కోసం కాల్పులు జరిపారు. పట్టణంలోని పలు ప్రాంతాలలో పోలీసులు కాపలా కాస్తున్నారు. నిన్నటి కాల్పులలో ఇద్దరు ఒక వ్యక్తి నేడు మరణించారు.

---:o:---

గుంతకల్లు - గుంటూరు ప్యాసింజరుకు స్వల్ప ప్రమాదం

హైదరాబాద్, జూన్ 28 : విజయవాడ డివిజన్‌లో, గుంతకల్లు - టొనికంక స్టేషనుల మధ్య నెం. 220 సంఖ్యగల స్టేషనర్ వద్ద నేడు ఇంజను పట్టాలు తప్పినట్లు, ఇట్టిట్ట మధ్య రైల్వేశాఖ పత్రిక ప్రకటనలో తెలియచున్నది. స్వల్పకే నాయాలు లభించగా రైళ్లబాటు పునరుద్ధరించారు.

ఇందు 913 మందుకు పట్టాలు తప్పినవి. అనంతరం పట్టాలు తొలగించేందుకు సిద్ధం చేయడం జరిగింది.

రాజమండ్రి జైలులో చెన్నారెడ్డి ప్రభృతుల నిర్బంధం అక్రమం

కేంద్ర నాయకులకు ఏ. మదనమోహన్ విజ్ఞప్తి: ఢిల్లీకి సమితి నాయకుల యాత్ర

న్యూఢిల్లీ, జూన్ 28 : అలెప్పుడేయబడి రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న తెలంగాణా నాయకులను తెలంగాణా ప్రాంతానికి బదిలీ చేసి, అక్కడ వారిని విడుదల చేయాలని కేంద్ర నాయకులకు నేడిక్కడ ప్రజా సమితి తాత్కాలిక అధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న శ్రీ ఏ. మదన్‌మోహన్ విజ్ఞప్తి చేశారు.

శ్రీ మదన్‌మోహన్, ఇక్కడ కేంద్ర నాయకులకు విజ్ఞప్తి చేయవచ్చిన ప్రజా సమితి ప్రతినిధ్యానికి నాయకత్వం వహిస్తున్నారు. తమ నాయకులను ప్రస్తుతం ఉన్న నిర్బంధంగా వ్యతిరేక వాతావరణం గలదని చెప్పి పిల్లల ఆంధ్ర ప్రాంతానికి బదిలీ చేయించి విడుదల చేయించేందుకు తాము ఉపప్రధాన మంత్రి మొరార్జీదేశాయ్, హోం మంత్రి వై. బి. చవాన్‌ల దృష్టికి తీసుకువచ్చి విజ్ఞప్తి చేయగలమని శ్రీ మదన్ మోహన్ అన్నారు.

డా. సంజీవ రెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీలను రాజమండ్రి సెంట్రల్ జైలులో నిర్బంధించటం అనే రాష్ట్రప్రభుత్వ చర్య మామూలుగా అనుసరించే పద్ధతికి భిన్నంగా ఏగ తీర్చుకునేదిగా, రాజకీయంగా అవివేకిగా పరిగణింపు వీలైనదిగా ఉన్నదని ప్రజాసమితి తాత్కాలిక అధ్యక్షులు అన్నారు.

ఈ ప్రతినిధ్యంలో ముగ్గురున్నారు. వీరు గత రాత్రి ఇక్కడకు వచ్చారు.

మేము కేంద్రప్రభుత్వానికి నాయకుల నిర్బంధంలో జరిగిన అక్రమాన్ని మనవిచేసి తొలగించేటందుకు, పార్లమెంటుకు కేంద్రానికి కూడా రాష్ట్రపతిపాలన విధించేటందుకు సరి అవసరాలను వివరించాలని వచ్చాము అని ప్రకటించారు.

తెలంగాణా రాష్ట్రం నిర్వాటుకన్నా వేరే మార్గమూ సమస్యను పరిష్కరించదని కూడా వారు పేర్కొన్నారు.

శ్రీ మదన్‌మోహన్ శ్రీ చవాన్‌ను నేడు కలుసుకున్న దరిమిలా రాష్ట్ర పతిపాలన విధించినా తాము ఎంతోకాలం విసిగిపోయామని, తమ లక్ష్యం ప్రత్యేక తెలంగాణాయేనని ప్రకటించారు.

శ్రీ చవాన్‌ను తాము కలుసుకుని ప్రజా సమితి నాయకులను విడుదల చేయమని విజ్ఞప్తి చేయగా ఈ విషయాన్ని ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రితోకూడా ప్రస్తావించి కృషి చేయమని సూచించారని శ్రీ మదన్ మోహన్ విలేకరులకు చెప్పారు. హోం మంత్రితో వారు 20 నిముషాలు చర్చించారు. ఈ సమయంలోనే తెలంగాణా సమస్యలపై చర్చించామని అన్నారు.

తెలంగాణా సమస్యపట్ల శ్రీ చవాన్‌కు గల అవగాహనపై శ్రీ మదన్‌మోహన్ సంతృప్తి వ్యక్తం చేశారు.

నలుగురు ఎమ్. ఎల్. ఏ. ల విజ్ఞప్తి

హైదరాబాద్, జూన్ 28: నలుగురు తెలంగాణాకు చెందిన శాసన సభ్యులు రాజమండ్రి జైలులో నిర్బంధితులైన తెలంగాణా నాయకులను విడుదల చేయమని కోరుతూ నేడు కేంద్ర నాయకులకు టెలిగ్రాంద్వారా విజ్ఞప్తి చేశారు. వారు శ్రీయుతులు మొరార్జీ, చవాన్‌లకు "తంతి ద్వారా విజ్ఞప్తిని పంపించారు.

---:o:---

పెద్దదిగా

మంత్రుల రాజీనామాపై సర్వింగరావు వ్యాఖ్య

హైదరాబాద్, జూన్ 28 : ఏడుగురు తెలంగాణా మంత్రుల మూకుమ్మడి రాజీనామాలు పెద్దదిగా అని తెలంగాణా ప్రజాసమితి కార్యదర్శి శ్రీ పి. నరసింగరావు నేడిక్కడ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి ముందే రాజీనామా చేసినందువల్ల ఈ రాజీనామాలు నిలువలేవని, పార్లమెంటరీ వద్దతి ప్రభుత్వంలో ముఖ్యమంత్రిగా రాజీనామా చేసినపుడు వీగిలిన మంత్రులు కూడా ఏదులు కోల్పోయినట్టేనని ఆయన అన్నారు.

తెలంగాణా మంత్రుల ప్రకటన మొదలి కట్టిలు గా ఉన్నదన్నారు.

మంత్రులు బాటుగా ప్రత్యే

కాంగ్రెస్ పాలనకి ధనదుర్వినియోగం

విచారణ జరిపించటానికి పశ్చిమ బెంగాల్ ఫ్రంట్ ప్రభుత్వ నిర్ణయం

కలకత్తా, జూన్ 28 : పశ్చిమ బెంగాల్‌లో కాంగ్రెస్ పరిపాలనలో వ్యవసాయాభివృద్ధి పేరిట అక్రమంగా ఖర్చుపెట్టిన అనేక కోట్ల రూపాయల విషయమై విచారణ జరిపించాలని యున్నైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వం నిర్ణయించినట్లు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి డాక్టర్ కానైలాల్ భట్టాచార్య నిన్న విలేకరులతో చెప్పారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ వ్యవసాయ శాఖను నిర్వహించిన సమయం కూడా ఈ విచారణ పరిధిలోకి వస్తుందని శ్రీ భట్టాచార్య చెప్పారు.

కొన్ని యంత్రాలు కొనుగోలులో ఈ దుర్వినియోగం సంఘటనలు బయటపడినట్లు ఆయన అన్నారు.

ఒక కోల్డ్‌స్టోరేజి యంత్రం మార్కెటులో 3 లక్షలు ఖరీదు వుండగా, దీనిని 7 లక్షలకు సైగా వసూలుచేసినట్లు, ఉదహరణగా మంత్రి చెప్పారు.

---:o:---

మంచిర్యాలలో 14 మంది అరెస్టు

ప్రత్యేక తెలంగాణా కోసం సత్యాగ్రహం

మంచిర్యాల, జూన్ 28 : మంచిర్యాల పట్టణము ప్రజాసమితి మరియు విద్యార్థి కార్యచరణ సమితి వేరువేరుగా మండి ప్రత్యేక తెలంగాణా రాష్ట్రసాధనకై సత్యాగ్రహము మొదలు పెట్టారు. వారు ప్రజాసమితి నాయకులైన ఎం. అర్జున్‌రావు, కె. వి. రమణయ్య, ఎ. రఘురాములు, హనుమంతరావు, కోమురయ్య, డి. లక్ష్మి నారాయణగౌడ్, పి. యాదగిరి, ఎ. కేశవరెడ్డి, ఆర్. సమ్మయ్య నాయకత్వములో ఈ సత్యాగ్రహము జరుపబడింది. అరెస్టు అయిన వారిలో మంచిర్యాల మున్సిపల్ కమ్యునిస్టు ఎస్. తంగవేలు, ప్రజాసమితి నాయకుడు శంకరయ్య మరియు విద్యార్థి నాయకులైన వి. మురళి, టి. రాములు, కె. గోపాల్ కూడా ఉన్నారు.

కేంద్ర ప్రభుత్వము అధిష్ఠాన వర్గం కాంగ్రెస్ నాయకులు అవలంబించుచున్న తెలంగాణా వ్యతిరేక విధానం గురించి విరసించబడింది. వెంటనే రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టాలని కోరారు. రాష్ట్రపతిపాలన విధించాలి. ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు చేయాలని సత్యాగ్రహులు నినాదాలు చేశారు. చెన్నూరులో కూడ 8 మంది సత్యాగ్రహులు అరెస్టు అయినారు.

---:o:---

అక్కుపల్లిహత్య కేసు

హైదరాబాద్ నుంచి కుక్కల రాక

విజయనగరం, జూన్ 28 : శ్రీకాకుళం జిల్లా అక్కుపల్లిలో ఇటీవల జరిగిన హత్య దోపిడీకి సంబంధించిన నక్సలైట్లను గురించడానికి హైదరాబాద్‌నుంచి పోలీసువారి కుక్కలు వచ్చాయి. హత్య జరిగిన గదిలో చనిపోయిన వ్యక్తి నెత్తురులో తడిసిన ఆరేటి ముద్ర ఉంది. ఇది ఒక మహిళకు సంబంధించినదై ఉండొచ్చని పోలీస్ వర్గాల్లో తెలుస్తున్నది. హత్యలోని దోపిడీలోని పాల్గొనటంకూడా పాల్గొంటున్నారని తెలుస్తున్నది.

శ్రీకాకుళంజిల్లా సోంపేట తాలూకాలో ఇటీవల జరిగిన హత్య దోపిడీలో సంబంధం కలిగిన్న అనుమానంపై పోలీసులు 59 మంది నక్సలైట్లను అరెస్టు చేశారు. తీవ్రంగా దర్యాప్తు జరుగుతున్నది శ్రీకాకుళం ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక సాయుధ పోలీసులు, సాయుధ రిజర్వు గట్టి గస్తీ జరుపుతున్నారు. పోలీసు పహరా బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీ కె.సి. శ్రీరామకుమార్ పర్యవేక్షణలో ఇది జరుగుతున్నది. డి.ఎస్.పి. శ్రీ జె.శ్రీరామమూర్తి (పార్వతీపురం), శ్రీకాకుళం డి.ఎస్.పి. శ్రీ జి. అబ్దుల్‌రహీంలు పర్యవేక్షిస్తున్నారు. (స్వ.వి.)

---:o:---

బాంబులు ప్రేలి ఇద్దరి మృతి 5 గురు నక్సలైట్లు అరెస్టు

కలకత్తా, జూన్ 28— 2 పరగణాలలో ఒక బ్యూరోక్రాట్ భవనంలో దొంగతనంగా నాటుబాంబులు తయారు చేస్తుండగా, నిన్న సాయంత్రం అది ప్రేలి ఇద్దరు మరణించారు, ఇద్దరు గాయపడ్డారు.

ఎక్కువ ప్రేలుడుపదార్థాలు దొంగబాంబులు, ఇతర రసాయనిక పదార్థాలను పోలీసులు స్వాధీనపరచుకున్నారు. నక్సలైట్లని చెప్పబడే 5గురిని అరెస్టుచేశారు.

---:o:---

సభలు-సమావేశాలు

శ్రీ సద్గురు సంగీత సభ, విజయవాడ ఆధ్వర్యాన 29వ తేది సాయంత్రం 6.30 గం. లకు వెలిదండ్ల హనుమంతరాయ గ్రంథాలయంలో శ్రీ అన్నవరపు రామస్వామిగారి పమోలా సంగీత కచ్చేరి జరుగుతుంది.

బొంబాయిలో డాక్టర్ల సమ్మె

రోగులకు యిబ్బంది

బొంబాయి, జూన్ 28: గౌరవ వేతనాలను నిర్వహిస్తున్న డాక్టర్లు నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో సమిపాటలలో పాల్గొనకుండడం వల్ల వైద్య సర్వీసులు దెబ్బతిన్నాయి.

హౌస్‌మెన్, రిజిస్ట్రార్లు, ఇంటరన్స్‌ల సమ్మెకు మద్దతుగా వారు విధి నిర్వహణకు హాజరుకాలేదు.

నాలుగు ప్రభుత్వ ఆసుపత్రులలోను వైద్య సిబ్బంది లేనందున అత్యవసర సర్వీసులను నేడు నిలుపుదల చేయవలసి వచ్చింది.

ఉదరవ్యాధి, జ్వరం మొదలయిన అంటువ్యాధులు నగరంలో ఉండగా ప్రజలకు ఈ సమ్మెవల్ల వైద్య సౌకర్యం స్తంభించిపోయింది. పయిటేటు ఆసుపత్రులు, చికిత్సా కేంద్రాలు పై వ్యాధులుకల రోగులకు తోడ్పడుతున్నాయి. బీదలకు వైద్య సౌకర్యం విషయంలో ఇదువల్ల ఇబ్బంది కలిగింది.

సమ్మె చేస్తున్న ఆర్.ఎం.ఓ.ల కార్యాచరణపై బీదలకోసం చికిత్సా కేంద్రాలు ఏర్పాటుచేశారు.

---:o:---

పెద్ద రాష్ట్రాలు ఏర్పాటు చేయాలి

ఎ ఐ సి సి కి పంజాబ్ నాయకుని తీర్మానం

చండీఘర్, జూన్ 28 : భద్రత, ఆర్థిక స్వాతంత్ర్యం, పరిపాలన సౌలభ్యం, దేశ సమైక్యతలను దృష్టిలో పెట్టుకొని దేశాన్ని పెద్ద రాష్ట్రాలుగా పునర్వ్యవస్థీకరించాలని కోరుతూ బెంగుళూరులో జరిగే ఎ.ఐ.సి.సి. సమావేశానికి పంజాబ్ కాంగ్రెసు నాయకుడు శ్రీ మోహన్‌లాల్ ఒక తీర్మానాన్ని పంపారు.

భాషా రాష్ట్రాల ఏర్పాటువల్ల పరిష్కారమైన సమస్యకన్నా ఎక్కువ సమస్యలు వచ్చాయని, ప్రాంతీయతత్వం పెరిగి, సమైక్యమైన జాతీయ సమైక్యతకు అవరోధంగా అవుతుందని ఈతీర్మానంలో పేర్కొన్నారు.

---:o:---

పెరూరు జమీందారు రామర్స్ కాలగర్భం

లమలాపురం, జూన్ 28 : పెరూరు జమీందారు శ్రీ జె.వి.బి. రామర్స్ నిన్న రాత్రి రక్తపు పోటు వలన మరణించారు.

ఆయన వయస్సు 49 సంవత్సరాలు. స్వర్గీయ రామర్స్ స్థానిక ఎస్.కె.బి.ఆర్. కళాశాలకు విరాళం ఇచ్చినవారిలో అగ్రగణ్యులు. ఆయన అనేక సంస్థలకు ముఖ్యంగా విద్యా సంస్థలకు పోషకులుగా ఉండేవారు. ఆయనకు గోప్పి విద్యాపీఠం వారు విద్యా పోషక అన్న బిరుదుకూడా ప్రదానం చేశారు.

ఆయన గత 15 సంవత్సరాలుగా ఆంధ్ర విశ్వవిద్యాలయ సెనెట్ సభ్యుడుగా పని చేశారు.

ఆయనకు భార్య, అయిదుగురు పుత్రులు, ముగ్గురు కుమార్తెలు, తండ్రి, ఇద్దరు సోదరులు ఉన్నారు.

ఆయన స్మృతి చిహ్నంగా స్థానిక కళాశాలను నేడు మూసివేశారు.

---:o:---

ఒ బెజవాడ మెడికల్ అసోసియేషన్ 37వ వార్షికోత్సవం ది ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ బ్రాంచి 27వ వార్షికోత్సవం 29వ తేదీ ఉదయం ఏలూరు రోడ్డులోని బి. ఎం. ఎ. ఇ. ఎం. ఎ.ల కార్యాలయంలోను, సాయంత్రం గాంధి నగరంలోని ఎన్. కె. పి. వి.ఎ. హిందూ హైస్కూలు ఆవరణలోను జరుగుతాయి.

వనరుల సమీకరణలో వ్యాపార వర్గాల సహకారం

కలకత్తా వాణిజ్య మండలి వజ్రోత్సవాలలో ఉపప్రధాని విజ్ఞప్తి

కలకత్తా, జూన్ 28: పన్నులు అధికంగా వున్నాయని ఫిర్యాదు చేయకుండా దేశ అభివృద్ధికి తగిన వనరులను కూడదీయటంలో తమతో సహకరించవలసిందిగా ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ నేడు వ్యాపారవర్గానికి విజ్ఞప్తి చేశారు.

ఎన్నడు పన్ను విధించినా విమర్శకు గురి అవుతున్నది. అయితే మీకు ఆసక్తిలేని వ్యక్తులపై పన్ను విధించినప్పుడు మీకు చాలా సంతోషంగా వుంటుంది ఆత్మవంచన అంటే పరిగా ఇదే. అందుకనే ఇతరులు మీరు అధికంగా పన్నులు చెల్లించాలని కోరుతారు. అటువంటివారు మీ కంటే ఎక్కువ మంది వున్నారు. ఇది మీరు గ్రహించరేమి? అని శ్రీ దేశాయ్ వ్యాపారవర్గం వారిని ప్రశ్నించారు.

కలకత్తా వాణిజ్యమండలి వజ్రోత్సవాలు ప్రారంభిస్తూ ఉపప్రధాని ప్రసంగించారు.

ప్రజల జీవన ప్రమాణం పెంచుటకు అన్నిరంగాలలోను శీఘ్రప్రగతి సాధించటం అవశ్యకం. పరిపాలనా నిర్వహణకే ఎంతో మొత్తం కావలసి వుంటుంది. అలాంటి స్థితిలో అధిక పన్నులు లేకుండా వనరులను పోగుచేయటం ఎట్లా ? అని శ్రీ దేశాయ్ ప్రశ్నించారు పేదప్రజల దైన్యస్థితిని కూడా వ్యాపారస్థులు గమనించాలి. నిజానికి పరోక్ష పన్నుల ద్వారా పేదప్రజలకు అధికపన్నుల భారం తగులుతున్నది. వ్యాపారస్థులు హెచ్చు పన్నులు చెల్లించటానికి వెనుకాడకూడదు అన్నారు.

ప్రపంచంలో ఎక్కడకూడా స్వేచ్ఛా మార్కెటు అనేది లేదనీ, వ్యాపారంపై నిర్బంధాలు విధించటానికి ఒకటే సూత్రం వుందనీ, సమాజానికి యీ నిర్బంధంవలన ప్రయోజనం వుంటుందా, వుండదా అనేదే ముఖ్యవిషయమనీ శ్రీ దేశాయ్ పేర్కొన్నారు.

మనం అంతా సమాజం కోసం జీవించాలి మన సుఖం సమాజం సుఖసంతోషాలపై ఆధారపడి వుంటుంది, అందుకని యీ సూత్రం ప్రాతిపదికగా వ్యాపారంపై నిర్బంధాలు వుండొచ్చును, అన్నారు

ఇది గాంధి శతజయంతి ఉత్సవ సంవత్సరం కనుక ఇప్పుడు వజ్రోత్సవం జరుపుకుంటున్న వాణిజ్యమండలి సభ్యులు గాంధిజీ ఉపదేశించిన అందరూ సోదరుల వలె మెలగాలి అనే సూక్తిని అనుసరించి నడుచుకోవడం మంచిది అని శ్రీ దేశాయ్ ఉద్బోధించారు.

కార్మికులు, యజమానులు ఒక కుటుంబం మేలగాలి

కార్మికునికి, యజమానికి సంబంధాలు సక్రమంగా అన్నిటిలోను పాలుపంచుకొనే ఒకే కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలవంటివి అని శ్రీ దేశాయ్ తెలియ చేశారు.

కార్మికులు యజమానులు ఒకే లక్ష్య సాధనకు కృషిలో భాగస్వాములు అన్నారు.

ఈ విధమైన సమానత్వంతో వ్యవహరిస్తే ఇతరులు ఇబ్బందులు కల్గించుటకు ఎన్ని ప్రయత్నాలు చేసినా యజమాని—కార్మిక సంబంధాలు హాయిగా వుంటాయని ఉపప్రధా వివరించారు.

ఇలురులకు అశాంతి కలుగ చేయుటానికి అవకాశం యిస్తూవాదదు. అటువంటి అవకాశం ఇవ్వకుండా యజమానులు జాగ్రత్తపడితే కార్మికులతో మెరుగైన సంబంధాలు నెలకొనగలవు అని ఆయన తెలియచేశారు.

రాజధానిలో లాఠీ ఛార్జి

(4 వ పేజీ తరువాయి)

భాగంలో ఉన్న గోదాములలోకి ప్రవేశించి, అందులో ఉన్న పత్రికలు కర్రలు బల్లలు మంచాలు తగులబెట్టారు. స్టీల్ గిన్నెలు వెదలుసామాన్లు ఎత్తుకుపోలు ఏటు తెలుస్తోంది. హిమాయత్‌నగర్‌లో ఒక తపాలా కార్యాలయానికి నిప్పు అంటించారు. సికింద్రాబాద్‌లో పోస్టాఫీసులో ఉన్న ఒక పాటశాలకూడా నిప్పు అంటించడం జరిగింది మధ్యాహ్నం 3 గంటల వరకు అందిన సమాచారం ప్రకారం నేడు జంటనగరాలలో అరెస్టులేవీ జరుగలేదు.

సచివాలయముందు 20 మంది మహిళల ధారణ

హైదరాబాద్, జూన్ 28: ప్రభుత్వ సచివాలయం ఎదుట 20 మంది మహిళలు, బాలికలు నిషేధాజ్ఞలు ఉల్లంఘించి గంటసేపు "ధారణ" జరిపారు.

"జై తెలంగాణా", అని మరికొన్ని ఇతర నినాదాలతోటు యీ ప్రదర్శకులజట్టు కాంగ్రెసు అధ్యక్షునకు, ప్రధానమంత్రికి వ్యతిరేకమైన నినాదాలు కూడా చేశారు.

ప్రధాన ద్వారాలవద్ద సాయుధపోలీసుదళం కాపలావున్నది. అయితే పోలీసులు ఎవరినీ అరెస్టు చేయలేదు. కొంత సేపటితరువాత సత్యాగ్రహులు అక్కడి నుంచి నిష్క్రమించారు.

పరంగల్ లో

వరంగల్, జూన్ 28 : నేడు వరంగల్‌లో నిషేధపు ఉత్తర్వులను ఉల్లంఘించినందుకు పికెటింగ్ జరిపినందుకుగాను 288 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో వరంగల్‌లో 190 మందిని, హనుమకొండలో 24 మంది ఎస్.జి.ఒ.లు, 46 మంది విద్యార్థులు, భాజీపేటలో 28 మంది అరెస్టయినారు.

25వ తేదీ రద్దు అయిన ఆర్.టి.సి. సర్వీసులు నేటినుంచి వరంగల్‌లోను, జిల్లా మార్గాలలోను పునర్ధరింపబడినవి. నిన్న వరంగల్‌లో 322 మంది, మెదక్‌లో 8 మంది ఖమ్మంలో 11 మంది అరెస్టయినారు.

రాజధానిలో ఉద్యోగుల పై దౌర్జన్యాలు

విజయవాడలోని ఉద్యోగుల ఆందోళన

విజయవాడ, జూన్ 28 . ఇక్కడ ఎన్. జి. ఓ. హోంలో లక్ష తరగతుల ఉద్యోగులు సమావేశమై హైదరాబాద్, నిజామాబాద్, వరంగల్ మొదలగు చోటలలో ఉద్యోగస్తులు, ప్రజలపై జరిగిన అత్యాచారాలను నిరసించి వాటిని గురైన వారిపట్ల తమ సానుభూతి ప్రకటించి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు, నాయకులు తమ వ్యక్తిగత అభిప్రాయ దురభిప్రాయాలను పక్కన పెట్టి రాష్ట్రంలో ప్రశాంతత నెలకొల్పాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత దుస్థితి ఏర్పడినందులో ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుటలో విఫలమైనందుకు రాష్ట్రంలోని ఉద్యోగస్తులందరికి ఒకే రీతిగా పరిగణించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ, స్థానిక, ప్రయివేటు సంస్థల ఉద్యోగులందరు ఈ ఉద్యమ ప్రయోజనాలకు గురైన వారికి తమ ఉద్యోగ సంబంధమైన సౌకర్యాన్నిచ్చేటి సహకారాన్నందించినా విజ్ఞప్తి చేశారు.

మచులీపట్నం ఆంధ్ర హైస్కూలు హెడ్ మాస్టారు శ్రీ వి. ధర్మారావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో శ్రీయుతులు పి. కృష్ణమూర్తి, కె. నారాయణ శర్మ వి. సాంబ్. కె. శర్మ, డి. వెంకటేశ్వరరావు, పి. వి. ఎస్. ఆర్. శర్మ, పి. జనార్దనరావు, ఆర్. రామదాస్, శ్రీ కాంత్, కె. ఆర్. కుటుంబరావు, ఎస్. ఎస్. ఎస్. శాస్త్రి, చంద్రమవులి స్వామిదాస్ మొదలగువారు ప్రసంగించారు.

జింక్ శుద్ధి కర్మాగారం

విశాఖలో జోయింట్ నిపుణుల చర్చలు

విశాఖపట్నం, జూన్ 28 : విశాఖపట్నం జింక్‌శుద్ధి కర్మాగారం ఏర్పాటు చేయటానికి గల అవకాశాలను పరిశీలించడానికి హాలెండ్ నుండి వచ్చిన అయిదుగురు నిపుణుల బృందం నిన్న అక్కడకు చేరుకున్నది.

ఈ కర్మాగారం ఏర్పాటు చేయటానికి ఏర్పడిన స్థలాన్ని సర్వే చేసేందుకు లోగడ 1964 లోను తిరిగి 196 లోను, పోలండ్ నిపుణుల బృందాలు ఇక్కడకు రావడం జరిగింది. కాని ఆ తరువాత, కర్మాగారం ఏర్పాటుపై ఆలోచన విరమించుకుంటుంది.

తిరిగి ఇప్పుడు ఈ జింక్ శుద్ధి కర్మాగారం నెలకొల్పే ప్రతిపాదన పునరుద్ధరించబడింది.

నిన్న చేరుకున్న ఈ పోలండ్ నిపుణుల బృందం సభ్యులు పరిశ్రమల జాయింట్ డైరెక్టర్ శ్రీ కె.పి. రావు, కలెక్టరు శ్రీ పి. ఎల్. ఇవాన్స్, జాయింట్ కలెక్టరు శ్రీ ఎస్. ఆర్. గోవిందరాజన్, పరిశ్రమల డిప్యూటీ డైరెక్టర్ శ్రీ కె. నరసింహారావులతో చర్చలు జరుపుతున్నారు.

భారత జింక్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సిన్హా, ఆదితర కేంద్రప్రభుత్వ ఉద్యోగులు ఈ చర్చల్లో పాల్గొంటున్నారు.

కర్మాగారం నెలకొల్పదగు స్థలాన్ని పోలండ్ నిపుణులు 28వ తేదీన పరిశీలిస్తారు.

ఈ నిపుణుల బృందం ప్రస్తుతం విశాఖపట్టణం సందర్శించేందుకు మాత్రమే ఇప్పుడు వచ్చారు. మరి ఏ ఇతర కేంద్రం సందర్శించటంలేదు. స్వ.వి.

---:o:---

కైకలూరులో పాస్ బాధి లకు సహాయం

కైకలూరు, జూన్ 28 : కైకలూరు తాలూకాలోని పేదరికపు శ్రీ శరద్ వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో పరిధి పాలకుల సమీపమూర్తుల 20 కుటుంబాలకు గోధుమపిండి ఉచితంగా పంపిణీచేశారు. ఇండ్లు కూలిపోయిన వారికి రు. 120 చొప్పున ఇవ్వబడినవి. పొయిన వారికి రు. 60 చొప్పున కాలాలకు మొత్తం ఖర్చులో రు. 34,000 పంపిణీచేశారు.

తహసీల్దారు గాలాక్ ఇచ్చిన సమాచారం ప్రకారం సోమవారం 123 మంది పాస్ బాధితులకు నిధి నుండి సహాయం.

సప్తపదిన విద్యార్థులకు ఆంధ్ర సౌకర్యాలు ఏర్పాటు

అధికారులకు ఎన్. జి. రంగా విజ్ఞప్తి

నిడుబ్రోలు, జూన్ 28 : తెలంగాణా ఆందోళన కారణంగా విద్యాసమస్యం పొందిన విద్యార్థులకు ఆంధ్రప్రదేశంలో అదనపు ప్రత్యేక విద్యాసౌకర్యాలు కలిగించాలని స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్.జి. రంగా (ఎం. పి.) విజ్ఞప్తి చేశారు.

శ్రీ రంగా నేడొక పత్రికా ప్రకటనలో యీ క్రింది విధంగా పేర్కొన్నారు :

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ప్రదేశ్ కాంగ్రెసులు ఒకవక్కనగాను, తెలంగాణా ప్రజాసమితి రెండవ పక్కనగాను వుండి యిప్పుడు సాగుతున్న సంఘర్షణ చాలాకాలం కొనసాగే సూచనలు బాగా కనబడుతున్నాయి.

తెలంగాణేతర ఆంధ్రులపై తెలంగాణా ఆందోళనకారుల వైఖరి మారినట్లు కనిపించటంలేదు. అట్లాగే తెలంగాణా విద్యాసంస్థలు పట్లగూడా ఆందోళనకారుల వైఖరిలో మార్పు కనబడటంలేదు.

తమ తప్పు ఏమీ లేకుండానే అమూల్యమైన విద్యాకాలాన్ని పోగొట్టుకొన్నట్లు

(మిగతా 4 వ పేజీలో)

మంత్రుల పర్యటనలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జూన్ 28 : పంచాయతీ రాజ్య మంత్రి శ్రీ తోట రామస్వామి, దేవాదాయ మంత్రి శ్రీ రుద్రరాజ రామలింగరాజు 29వ తేదీ ఉదయం, విమానంలో ఇక్కడ నుంచి బయలుదేరి గన్నవరం వెడతారు. గన్నవరంనుంచి కారులో ఏలూరు వెళ్లి అక్కడ జిల్లాపరిషత్ అతిథి గృహంలో బస చేస్తారు. 30వ తేదీ ఉదయం కాకినాడ వెడతారు. జూలై 1వ తేదీవరకు కాకినాడలో పట్టణ పౌరక సంఘానికి చెందిన అతిథి గృహంలో మకాం చేస్తారు. 2వ తేదీ విశాఖపట్నం వెళ్లి, 3వ తేది హైదరాబాద్ తిరిగివస్తారు.

ఆకాశవాణి

తెలుగులో వార్తలు ఉ 7.00 మ 1.50, సా. 7.00 ఆంగ్లంలో వార్తలు : ఉ 6.40, 8.15 మ. 1.30, సా 6. రా 9.00

సోమవారం, జూన్ 30

హైదరాబాద్ ఎ

(405.4 మీ)

ఉ. 6.30 వందేమాతరం 6.35 భక్తి రంజని 7.15 విలయ విద్వాంసుడు 7.15 విలయ విద్వాంసుడు 8.30 అలిత పంచదశన్ మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 విలయ విద్వాంసుడు 1.40 చిత్ర సీమ సా 6 05 ప్రాంతీయ వార్తలు 6.25 వ్యవసాయదారులకు 6.30 గ్రామసీమల 7.15 తెలుగుబాట 7.30 చిత్రసీమ 7.45 రేడియో కళాకారు 8.15 అలిత పంచదశన్ 8.45 కవితావాణి 9 15 పికాసా తరంగిణి 9.30 జానపద గేయాలు 9.45 అమర భారతి 10.35 జనగణమన.

హైదరాబాద్ బి

కడప 333 3 మీ

విశాఖపట్నం 322 6 మీ

సా 5.55 నుండి రా. 10.35 వరకు

283 మీ

ఉ. 6.30 వందేమాతరం 7.00 భక్తి లంగీత్

మ. 2.00 జె. ఎస్ బేగ్: తుమ్రీ, 2.20 యాం సంగీత్ 2 30 బహినోంకే మే

రా. 8.00 కె. ఎస్ బేగ్: తుమ్రీ, ధాద 8.25 కె. ఎస్. బేగ్: తుమ్రీ, ధాద 9.00 చిత్రతరంగిణి 10.00 ఆర్కెస్ట్రా పసంద్ 10.30 జనగణమన.

విశాఖపట్నం

357.1 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.10 భక్తి రంజని 6.45 సూక్తిముక్తావళి 7.15 హైదరాబాద్‌వరకు 8.30 హైదరాబాద్‌వరకు

మ. 12.30 కార్మికుల కార్యక్రమము 1.00 చిత్రతరంగిణి 1.40 వసిడి పంటలు

సా. 5.30 కె. వి. రెడ్డి: పయోలిన్ 5.55 స్థానిక ప్రకటనల 6.15 సంప్రదాయ సంగీతం 6.25 వ్యవసాయదారులకు 6.30 వాద్యచిత్రం 6.45 గాంధీజీ రచనలనుండి కొన్ని మేట్టాలు 7 15 పంటసీమల 7.45 అనవరాజ గేయకవిత 8.25 ప్రాదేశికసంగీత సంగీత్ 9.15 పికాసాతరంగిణి 9.30 జానపద గేయాలు 9.45 అమర భారతి 10.35 జనగణమన.

మద్రాసు ఎ

416.7 మీ

ఉ. 6.00 వందేమాతరం 6.55 నాదస్వరం 7.30 పాల్ఘాట్ కె. వి. నారాయణస్వామి 8.45 చిత్రగానం 9.15 రూపకం 9.45 సంగీతమంజరి 10.00 బి. ఎతిరాజులు : నాదస్వరం 10.30 మధురగీతం

మ. 12.00 కార్మికుల కార్యక్రమము 12.30 ఆర్. మయూరావళి 1.00 స్త్రీలకు 1.30 చిత్రగానం 1.00 వాద్యగోష్ఠి

సా. 5.45 తెలుగు పాట 6.30 వాద్యసంగీతం గోటువాద్యం 6.45 చిత్రగానం 8.00 లోతుల కోసం 9.30 గాంధీజీ జీవిత కథ ఎట్టయం 9.45 రాత్రం పగలు, వళ్ళి 10.30 చిత్రగానం 11.00 జనగణమన.

రాజీనామా ఉపసంహరణ?

(4 వ పేజీ తరువాయి)

గురించి కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ నిజలింగప్పకు, ఇతర అధిష్ఠాన వర్గం నాయకులకు ముఖ్యమంత్రి నేడు తెలియచేశారు.

మేము ఏమీ తక్కువ వాళ్లంకాదు అని చెప్పడానికి తమ రాజీనామా ఉపయోగపడుతుందనుకుంటే అంటూ ఒక తెలంగాణా పెద్ద వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి రాజీనామాను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు చేత తప్పనిసరిగా ఆమోదింపజేయడానికి అవసరం లేకపోయినా ఈ మంత్రుల రాజీనామా ఉద్దేశించబడిందని కొందరు వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రి రాజీనామా ఇవ్వక మునుపే మంత్రుల రాజీనామా ఆవసర లేకపోయినా, శ్రీ గురుమూర్తి మిగిలినవారిని ఇరకాటంలో పెట్టి, సంకట స్థితి కల్పించి రాజీనామా పరక వారిని తరిమారని మరికొందరు అన్నారు.

అయితే తెలంగాణా మంత్రులు, సంకల్పించినదానిని, మూకుమ్మడిగా ప్రాంతీయ సంఘం అధ్యక్షులు ముఖ్యమంత్రికి అందించినట్లు శ్రీ చౌక్కారావు సన్నిహిత వర్గాలవారు చెబుతున్నారు.

ముఖ్యమంత్రి రాజీనామాపై భిన్నాభిప్రాయాలు

విజయవాడ, జూన్ 28 : ముఖ్యమంత్రి పదవికి, శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి రాజీనామా పత్రాన్ని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకు అందచేశారన్న వార్త ఇక్కడ చాలమందికి ఆశ్చర్యాన్నే కాక విచారాన్నికూడా కలిగించింది. అయితే కొద్దిమంది ఆశ్చర్యపడనివారు, కూడా లేకపోలేదు. కాని దీని పరిణామ మేమిటో మాత్రం ఎవ్వరు ఊహించలేక పోతున్నారు.

ముఖ్యమంత్రి అతి దాకచక్కంగా వ్యవహరించి పార్లమెంట బోర్డును చాలా ఇరుకులో పెట్టారని ఒక కాంగ్రెసువాది అంటే ఈ రాజీనామాను అసలు పార్లమెంటరీబోర్డు ఆమోదిస్తుందా అని మరొక కాంగ్రెసువాది అన్నారు.

ఎప్పుడో చేయవలసింది ఇప్పుడైనా చేసినందుకు సంతోషం అని మితవాద కమ్యూనిస్టు అంటే ముఖ్యమంత్రి రాజీనామావల్ల జరిగేదేమింది ? సమైక్య ఆంధ్ర వర్ధిల్లాలి కదా అని ఒక మార్క్సిస్టు కమ్యూనిస్టు అన్నారు

ముఖ్యమంత్రి రాజీనామా యిచ్చినంత మాత్రాన చాలదు. రాష్ట్రపతిపాలన ప్రవేశపెట్టి ప్రశాంత వాతావరణంలో అన్ని పార్టీల ప్రతినిధులతో సమావేశంజరిపి ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు నిర్ణయించాలి వుంది అని జనసంఘ ప్రముఖులొకరు వ్యాఖ్యానించారు.

ప్రత్యేక తెలంగాణా ఇవ్వటం తప్పనిసరంలేదు ఇంకావెందుకు ఆంధ్రలు అక్కడ దెబ్బలు తినటం ఆస్తులు నష్టపోవడం అని స్వతంత్ర పార్టీ కార్యకర్త ఒకరు అన్నారు.

డా. చలపతిరావు టెలిగ్రాం

శాసన సభ్యులు డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు ముఖ్యమంత్రికి ఈ ఉదయం ఒక టెలిగ్రాం పంపారు. అందులో ఆంధ్ర ప్రదేశ్ సమైక్యతను కాపాడటానికి ఆయన చేసిన ఉజ్జ్వలమైన త్యాగం ప్రశంసనీయం అన్నారు. సమైక్యాంధ్ర చిరకాలం వర్ధిల్లాలిని శకించారు. ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని నిరసింపచేసేందుకు వీలుగా నాయకులను విడుదల చేయవలసిందిగా డాక్టర్ చలపతిరావు రమ టెలిగ్రామ్‌లో ముఖ్యమంత్రిని కోరారు.

ఇంతమంది యిన్ని అభిప్రాయాలు వ్యక్తం చేసినా సామాన్య కాంగ్రెసు కార్యకర్తలకు మాత్రం ముఖ్యమంత్రి తీసుకున్న చర్య, అంతగా నచ్చినట్లు కనిపించదు. రాజీనామా యివ్వదలుచుకుంటే ఎప్పుడో యివ్వవచ్చు కదా! అంతా అయిన తరువాత తెలంగాణా నాయకులను అరెస్టు చేయడం, వారిని విడుదల చేసుకున్న తరువాత, తెలంగాణా ప్రజల కోసం ముఖ్యమంత్రి పదవిని త్యజించి జనం ప్రజలు పడుతున్న సమయంలో ఆయన రాజీనామా పెట్టటం ఎందుకో తమకు అర్థం కావటం లేదన్నారు.

అయితే తమ సహచరులైన తెలంగాణా మంత్రులందరూ రాజీనామా చేయడానికి సిద్ధపడుతున్నప్పుడు రాజీనామా యివ్వడం ఆయనకు మాత్రం గర్వంతరం కలిగించి కొందరు కాంగ్రెసువాదులు వాపోయారు.

ఇలావుండగా తమ సహచరులైన తెలంగాణా మంత్రులు, ప్రత్యేక తెలంగాణాను వ్యతిరేకిస్తూ, పక్షజనుల ఆమోదానికి ప్రధాని అష్టసూత్ర ప్రణాళికను ఆమోదించి, మిగులుసిద్ధంకై శ్రీ భార్గవ కమిటీ నిర్ణయానికి ఎదురు చూస్తున్న తెలంగాణా మంత్రులు యిప్పుడు హఠాత్తుగా రాజీనామా యివ్వడానికి సిద్ధపడటానికి తగిన కారణమేమి కల్పించారుదా అని అంటున్నారు.

డా. చెన్నారెడ్డి, కొండాలక్ష్మణ్ బాపూజీ ప్రభృతులను అరెస్టు చేయడం యిష్టం లేకపోతే, అప్పుడే నిరసనగా రాజీనామా యివ్వి వుండవచ్చుగదా! రెండు రోజులు ఎందుకు నిదానించారు ? ఇప్పుడు ప్రత్యేకంగా ఏమి జరిగింది ? అని వారు ప్రశ్నించారు.

అయితే యిప్పటికి మాత్రం ఏమంటుంది. పార్లమెంటరీబోర్డు మాత్రం అయిన రాజీనామా ఎందుకు ఆమోదిస్తుంది. ఆమోదిస్తే మాత్రం వేరే యింకో నాయకు కావలసివస్తుంది. ఎవరైనా వున్నా ఆయన మాత్రం తెలంగాణా ఉద్యమాన్ని ఎదుర్కోగలడా ? ప్రత్యేక తెలంగాణా ఏర్పడటానికి కాంగ్రెసు అధిష్ఠానం అనుమతులు ఆమోదిస్తే కాదనేవా ఉండవచ్చు ? అని వారు వాదిస్తున్నారు.

---:o:---

కొత్త పంథాపరామర్

గంటల పంచాంగం

శోభకృత్నామ సంవత్సరం ఆషాఢ శుక్ల పూర్ణిమ 1969 సం॥ జూన్ 29 ఆదివారం శ్రవణం రా. 1 34 మూల రాత్రి 10, పిర్యమం ప 9 53 మొదలు 17 వరకు.

1969 సం. జూన్ 30 సోమవారం బహుళ పాడ్యమి రా 9 30 పూర్వా రా. 8.43 ఉత్తరం ప.8.11 మొదలు

ఆంధ్రపత్రిక

[illegible]

[illegible] ఆదివారం

రాజీనామాలు

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారు తన రాజీనామా పత్రాన్ని కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డుకు సమర్పించారు. ఇది ఇట్లా జరగడం విచిత్రాన్ని కల్గించడం సహజం. శ్రీ బ్రహ్మానంద రెడ్డి ముఖ్యమంత్రి పదవిని చేబట్టిన దగ్గర నుంచి రాష్ట్రం అభివృద్ధి మార్గంలో కొత్త పుంతలు చూడగలిగింది. పరిస్థితికి అనువైన పద్ధతిని అనుసరిస్తూ ఆయన రాష్ట్రాన్ని సుష్టు అభివృద్ధి మార్గంలో పెట్టగలిగారు. అయితే రాష్ట్రంలో ఇప్పుడు పరిస్థితులు విపరీతంగా రూపుకట్టి ఇవ్వటి ఈ పరిస్థితిని తెల్పి పెట్టాయి. తమ వెంట ఉన్న తెలంగాణా మంత్రులు రాజీనామా ఆలోచనకు దిగడంతో, ఒక మంత్రి రాజీనామా ఇవ్వడంతో, ఏర్పడిన పరిస్థితిలో ఆయనకు ఇప్పుడు చేసేటట్లు చెయ్యడంకన్నా మార్గంలేక పోయింది. జీవితంలో కష్టసుఖాల పద్ధతిలోనే చరిత్రలో హెచ్చుతగ్గులు కూడా సంప్రాప్తం అవుతూ ఉంటాయి.

ఒక్క ఆరు నెలల క్రిందట, ఎంతో బాగా ఉన్న రాష్ట్రం, ఈ ఆరు నెలలలో ఇట్లా అయిపోయి, జన సమూహక్లేశం భరించదానికై, ప్రభుత్వము, ప్రభుత్వ యంత్రాంగముకూడా స్తంభించిపోయిన పరిస్థితి ఏర్పడిందంటే ఆ పరిస్థితిని దక్కాదిద్దడానికి ఇప్పుడు అధికారంలో ఉన్నవారి పద్ధతులు చాలినవి కాలేక పోయినాయన్న విషయం స్పష్టమై గోచరిస్తున్నది.

మరి రాష్ట్రంలో ఈ పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అందుకు కారణాలు ఏమిటి? అని పరిశీలన చేస్తే, అప్పుడు ఈ ఆరు నెలలుగా రాష్ట్రం భరించవలసి వచ్చిన విషాద చరిత్ర యొక్క విశ్వరూపం అంతా గోచరిస్తుంది.

కాంగ్రెసు వారిలో కాంగ్రెసు వారికీ ఏర్పడిన వివాదాలు. తగాదాలు చిలవలై, పలవలై రాష్ట్రానికి, కాంగ్రెస్ సంస్థకు గూడా ఒక విధమైన అప్రతిష్టను తెల్పిపెట్టిన చరిత్ర అంతా కళ్ళకుకట్టినట్లు కన్పిస్తుంది.

ఈ అప్రతిష్ట రాష్ట్రానికి సంప్రాప్తం కాకుండా తప్పించాలని, రాష్ట్ర సమైక్యతను అవిచ్ఛిన్నం చేయాలని ఏకైకలక్ష్యం శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఎంతో కృషి చేశారు. జరిగిన పొరపాట్లను నిర్భయంగా అంగీకరిస్తు, ఆ పొరపాట్లను సరిదిద్దుకోటకు చేయదగ్గవన్నీ చేయడానికి రక్షణల విషయంలో తెలంగాణా వారిని సంతృప్తి పరచి, సామరస్యాన్ని సాధించడానికి ఆయన చేసిన కృషిని ఎవరూ కాదనలేరు. అయినా అది ఫలితానికి రాని పరిస్థితి ఏర్పడి పోయింది.

అధికారంలో ఉన్నవారు రాష్ట్రం ఏకత్వస్థితి కొనసాగాలని యత్నిస్తూ, ఆ ఏకత్వ స్థితికి భంగకరమైన ఆలోచనా పద్ధతిని అవలంబించినట్లు అందువల్ల ఈ పరిస్థితి ఏర్పడిందట్లు చెప్పేవారు గూడా కన్పిస్తున్నారు.

కాంగ్రెసు వారు కాంగ్రెస్ వారి కోసం చేసుకొన్న ఈ పని అంతా, కాంగ్రెసు వారి వల్లనే విపరీత పరిణామాలకు లోనై ఈ పరిస్థితికి దారి తీసిందని చెప్పేవారూ ఉన్నారు.

1967 ఎన్నికల అనంతరం శ్రీ బ్రహ్మానంద రెడ్డి మంత్రి వర్గం ఏర్పడ్డప్పుడు, ఆ మంత్రివర్గం చల్లబోహార్దం బలమైనదిగా ఉంది. రాష్ట్రంలోనే గాక, కేంద్రంలో కూడా ఆ మంత్రివర్గంపట్ల కుతూహలం కన్పిస్తూ వచ్చింది ఇప్పుడు అది ఎక్కడా కన్పించదు. ఈ పరిస్థితి ఏర్పడ్డానికి అయిన కారణాలను పరిశీలించిన వారు వెలుతున్నా దాన్ని బట్టిచూస్తే, కొన్ని ప్రధాన విషయాలు దృష్టికి గోచరం అవుతాయి.

కాంగ్రెసు పార్టీ పేరను ఈ మంత్రివర్గం ఏర్పడిందేగాని, ఆ కాంగ్రెసులో ప్రబలమైన శక్తులను తన వైపునకు ఆకర్షించడం అన్నది చెయ్యలేక పోవడమే గాక, ఆ శక్తులను దూరంగా ఉంచుతూ, సాధ్యమైతే పూర్తిగా వానిని అణచి వేయడానికికూడా యత్నం జరిగిందని, అదే ఈ పరిస్థితికి దారితీసిందని వ్యాఖ్యానిస్తున్న వారు ఉన్నారు.

తెలంగాణా వివాదం అంటూ ఆవిర్భావం చెందిన తర్వాత గూడా మిగులు నిధులతో, ముల్కీ హక్కులతో బయటి వర్గాలను కట్టుకొని, ఈ వర్గాలను అణచి ఉంచాలన్న ప్రయత్నమే ప్రబలంగా జరిగినట్లు గూడా వారు భావిస్తున్నారు.

ఇటువంటి పరిస్థితి ఏర్పడినప్పుడు, రాష్ట్రంలో పరిణామాలు ఇప్పటికన్నా భిన్నంగా రూపుకట్టవు; రూపుకట్టే స్థితి అక్కడ లేదు. పైగా ఈ పరిస్థితి ఉత్తేజితం అయి కొద్దీ కాంగ్రెసు వారి అదుపులో లేని కొత్త శక్తులు తలఎత్తి క్రియా మానాలు కావడం కూడా జరిగింది.

ఇప్పుడు రాష్ట్రంలో ఏర్పడిన స్థితిలో బాధ్యతలను వహించడానికి కాంగ్రెసులో ప్రబలులైన నాయకులు గూడా ముందుకు రాలేక పోతున్నారు, అందుకు ఇంతకన్నా వేరే కారణం కన్పించదు.

ఈ పరిస్థితిలో కాంగ్రెసు అధిష్ఠానవర్గం ఈ ఆంధ్రప్రదేశ్ వ్యవహారాన్ని గురించి పరిశీలన చేసి నిర్ణయాలు చెయ్యవలసిన స్థితి ఏర్పడింది. ఇప్పుడు రాష్ట్రంలో వివిధ శక్తులు, వివిధ రకాల ద్రుక్పథాలు అవలంభించి పని చేస్తున్నాయి. రాష్ట్రంలో ఒక ప్రాంతంలో పరిస్థితి నిమ్నకు నీరెత్తినట్లుకన్పిస్తున్నదనగా, అది ఏ ఒక్క నాయకుని ప్రాబల్యం చేత, లేక ఆ జిల్లాపై ఆ నాయకులకుగల అదుపుచేత అట్లా ఉన్నదని అనుకోవడం ఏ సందర్భంలోను సరైన ఆలోచన కాదు. రాష్ట్రం ఇట్లా అగచాట్లకులోనుకావడం కన్నా విడిపోవడమే మంచిదనుకొన్న మానసికి స్థితి ఏర్పడ్డంతో, ఈ సమస్య ఇప్పుడేతీసుకుందామని అనిపిస్తుంది జాతి క్లేశం కష్టమయినప్పుడు ఎటువంటి భావపరంపర సంభవం అవుతుందో ఎవరైనా ఊహ చెయ్యవచ్చు. ఇట్టి పరిస్థితి ఇది గనుకనే, కాంగ్రెసు కార్యనిర్వాహకులో ఎవరి మెజారిటీ ఉంది, ఎవరికి మెజారిటీ లేదు అన్నది సమస్య కావడి లేదు. అంతేగాక ఆ మెజారిటీ వల్ల ప్రయోజనం ఏమీ ఈ సడిచిన చరిత్రలో పని చెయ్యలేదు. కనుకనే కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఈ అన్ని విషయాలను పరిశీలించి పద్ధతిలో గాక, విశేషమైన మనస్సుతో, ఈ సమస్య ఇప్పుడేతీసుకుందామని వచ్చిందన్నంతి కొత్త ఆలోచనతో పరిశీలన చేసి, తగు నిర్ణయాలు చెయ్యవలసిఉంది.

—అం—

ఇందిరాగాంధి జకర్తా రాక

జకర్తా జూన్, 28. భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు టోక్యోనుంచి ఇక్కడకు విమానంలో వచ్చారు ఈమె ఇండోనేసియాలో అయిదు రోజులపాటు అధికార పర్యటన జరుపుతారు.

భారత్ ఇండోనేసియాల మధ్య అనాదిగా గల స్నేహ సంబంధాలను తన పర్యటన మరింత బలపరచడానికి తోడ్పడగలదని శ్రీమతి గాంధి ఇక్కడ చెప్పారు

భారత ప్రధానికి జకర్తా విమానాశ్రయంలో ఇండోనేసియా అధ్యక్షుడు జనరల్ సుహార్తో ఘన స్వాగత మిచ్చారు.

తెలంగాణా మంత్రుల రాజీనామా

